
# నీళ్ళ బాగోతం

కె.కె. రఘునందన



# కథ



దేవుడు వరమిచ్చినా పూజారి
వరమియ్యని చందంగా తయారయింది
మా కొళాయిల బాగోతం....!!
ఇంతకీ పూజారి పాత్రను సమర్థవంతంగా
వహిస్తున్నదెవరనుకున్నారు? తిప్పడు.
వాడిని వాటర్ ట్యాంకు నింపి,
కొళాయిలు వదలడానికి మా
సర్పంచే పెట్టాడు.



వాడికి ఎప్పుడు తిక్క రేగుతుందో తెలీదు గాని జనాలతో చెడుగుడు ఆడుకుంటాడు. ఇంట్లో గుక్కెడు నీళ్లు లేని వాళ్లంతా గుడ్లనీళ్లు కక్కుకుంటుంటే వాడికింతా అంతా ఆనందం కాదు. అసలు వాడి ఉనికి వాడికే తెలీదు.

ఓసారి 'కుమ్మరి ఖానా' దగ్గర పకోడీ కొట్టు దగ్గర దేభ్యం మొహం పెట్టుకొని పకోడీలకు చేయి చాస్తూంటాడు. మరోసారి రామ కోవెల దగ్గర యాత్రికులను కొబ్బరి చిప్పలిమ్మంటూ వేధిస్తాడు. దేవుడికి దశావతారాలున్నాయన్నది పురాణముఖంగా నమ్మాలి తప్ప ఈ తిప్పడి అవతారాలు మాత్రం చెప్పలేనన్ని అని ప్రత్యక్ష సాక్ష్యంగా చెప్పవచ్చు.

ఒకప్పుడు తిప్పడు గోచీ పెట్టుకుని రామకోనేట్లో బుడుంగున మునిగి బుడుంగున తేలి జల్లెడ పట్టి భక్తులు విసిరిన రూపాయి, అర్థ వెతుక్కునేవాడు.

తరువాత కొంత కాలం ఎర్రప్ప ఇడ్లీ కొట్లో పప్పు రుబ్బుతూ బ్రతికాడు. మునసబుగారింట్లో మైకు, లైటింగుల మెకానిక్కూ వీడే. బోడి కొండను దర్శించుకునే యాత్రికులకు వీడే గైడు. కోనప్పగారి తోటలకి కాపలా నుంచి సుదర్శనం వారి గొడ్ల చాకిరీలకి సాగింది వీడి ప్రస్థానం. ఆనక చీనప్ప గారింట్లో తెలుగు మందులు కల్వాల్లో నూరుతూ కూడా గడిపాడు.

అలాంటి తిప్పడికి మా ఊర్లో మూతిగాడని పేరు. అయితే దాని వెనుక పెద్ద కథ వుంది. అల నాటి ఆంజనేయుల వారు ఎర్రని పండనుకొని ఎంచక్కా ఆదిత్యుని అందుకోబోతే మూతికాలి పొంగింది...అదే మాదిరిగా తిప్పడు ఓసారి పందానికి దిగి నోట్లో బాంబుపెట్టుకుని మరీ వెల్గించుకుని సాహసించిన పాపానికి ఢామ్మంటూ పేలి మూతి పూరీలా పొంగింది. పందెంలో గెల్చుకున్న డబ్బంతా డాక్టర్‌కి ధారపోసినా మూతి వాపు ఏమాత్రం తగ్గలేదు.

అయితే ఆ వంకర మూతి తిప్పడికి కొంత కాలం తిండిపెట్టిందనడంలో అతిశయోక్తి లేదు. అదీ మా ఊర్లో శివరాత్రికి వచ్చిన సర్కస్ కంపెనీ యజమాని వీడినీ, వీడి మూతినీ చూసి ముచ్చట పడిపోయి తన కంపెనీలో చేరమన్నాట్ట.

ఇంతకీ దేనికని అడిగారు కాదు.

ఆ సర్కస్‌లో మొత్తం ముగ్గురు బఫూన్లలో ఒకడు ఈ మధ్యనే టపా కట్టేసాట్ట. అందుకని హాస్యం కరవైన ప్రేక్షకులకి పొట్ట పగిలేలా నవ్వించడానికి వీడి అవతారం ఎంతగానో ఉపకరిస్తుందని నియమించుకున్నాట్ట.

కానీ, ఆ బఫూన్ బాగోతం మూన్నాళ్ల ముచ్చటే అయింది. కారణం. శ్రీకూర్మం డోలా యాత్రలో సర్కస్ వేస్తుండగా వీడు పూటుగా తాగొచ్చి సర్కస్ అమ్మాయితో తనని లవ్వాడమంటూ వేదించుకు తిన్నాట్ట. దాంతో కంపెనీ యజమాని పోలీసుల చేత వీడిని సాగ్గొట్టించి ఇంటికి సాగనంపాడట!

అయితే ఆ పరాభవాలేవీ ఊర్లో వారికి తెలీకుండా గుట్టుగా నెట్టుకొచ్చి చివరకి సర్పంచ్ కాళ్లపై పడి దారి చూపమన్నాట్ట. ఆనాటికే ట్యాంకు నింపి, నీళ్లొదిలే పూడిగాడిని ఎప్పుడెప్పుడు పీకుదామని చూస్తున్న సమయంలో తిప్పడు ఆపద్బాంధవుడిగా కనిపించాడు. కానీ ఆ తిప్పడే జనాలందరి పాలిట సైంధవుడయ్యాడు.

ఈరోజు అదే పరిస్థితి.

తనకు ఈ రోజు కూడా నీళ్లు హుళ్లక్కేనని ముందస్తు అంచనాలు కట్టిన మా ఆవిడ తెగ రుసరుసలాడిపోతోంది.

అదే సమయంలో శతజయంతిగారు కేకలేస్తూ దిగారు. ''ఏమోయ్! కేశవా! మీకెవరికీ పట్టలేదా? ఆ తిప్పడస్సలు నీళ్లెక్కించాడో లేదో తెలీదు. నిన్న మెయిన్ జంక్షన్‌లో కనిపించాట్ట. అప్పటి నుంచీ అయిపు లేడు'' అన్నారు.

''చూడండి...ఆ ఎర్రటి ఎండలో ఆడాళ్లంతా ఎలా చెమట్లు కక్కుతున్నారో.... వీడికి మతీ, సుతీ వుందా లేదా? నీళ్లిచ్చేది.... చచ్చేది వుందా లేదా?'' వెర్రెత్తి పోసాగారు విజయభేరిగారు.

మేమలా తిప్పడిని తిట్టుకుంటూ వెదుకులాట మొదలుపెట్టేంతలో ''బుస్... బుస్.... గుర్ గుర్.. జ్...జ్...'' చప్పుడు చేస్తూ కొళాయి.

అంతే మా ఆవిడ వసుధ ఒకటే పరుగు. చంకనున్న బిందె జారి నేల మీద పడబోతే నిలదొక్కుకుని క్యూలోకి చేరింది. తర్వాత బిలబిల మంటూ మరికొందరు వచ్చి చేరారు.

భీముడమ్మ తెలంగాణా శకుంతలలా బైఠాయించింది. శతజయంతి గారి కోడలు తిమ్మాయమ్మ కూడా సంసిద్ధంగా నిల్చుంది.

కొళాయెచ్చేసింది!!

మధ్యనున్న తన బిందెను చేత బట్టి గట్టు మీదున్న తిమ్మాయమ్మ బిందెను తోసి పారేసి మరీ తన బిందెను పట్టుకుంది భీముడమ్మ.

''మొదటి బిందె నాదే!'' ఊసూరుమంటూ వాపోయింది తిమ్మాయమ్మ.

''నీ బిందెనిన రాసిపెట్టుందేటే....'' ధాష్టీకం చెలాయించింది భీముడమ్మ.

వెనుకనున్న శంకరమ్మ ఈ వాదన వింటూనే ముందకొచ్చి ''ఎంత పొగరేనీకు'' అని భీముడమ్మతో బిందెతో యుద్ధానికి దిగింది.

రెండు బిందెలు ఢణేల్.... ఢణేల్‌మన్నాయి. ఇదే సందని సునీత తన స్టీలు డ్రమ్ముని ముందుకు తోయబోయింది.

తన సిల్వర్ బాల్చీని కొళాయి గొట్టానికి తగిలించింది నీరజ. మిడిగుడ్లు వేసుకొని సాల్లేని కుక్కల్లా చూస్తున్నది కొందరయితే, కస్సుబుస్సు మంటూ కలబడాలని వువ్విళ్లూరారు మరికొందరు.

''చూశావుటయ్యా కేశవా! ఆ భీముడమ్మ దౌర్జన్యం ఈ ఆగడాలని ఆపే నాధుడే లేడా...'' తన అక్కసును కక్కారు విజయభేరిగారు.

''భీముడమ్మది ఈ ప్రాంతం కానేకాదు. రాయలసీమ, రాంధాళి. వేటకొడవళ్ల మధ్యన బ్రతికిన మనిషి. ఈ ఊరి సంబంధం చేసుకుంది. వచ్చినప్పుడల్లా పేటలు పట్టుకుని ఉండిపోతుంది'' బరువుగా నిట్టూర్చారు శతజయంతిగారు.

మేమలా మాట్లాడుతుండగానే ఠపీమని కొళాయి ఆగిపోయింది. అంతవరకూ యుద్ధ వైఖరిలోనున్న మగువల దృష్టి తిప్పడి మీదకి తిరిగింది.

''ఈడి జిమ్మడిపోనూ... ఈడికేం పోయే కాలం.... పావుగంటయినా ఇవ్వలేదు.... రాతిరి నీళ్లెక్కించకుండా ట్యాంకు మీద తొంగుంటాడా'' సునామిలా విరుచుకు పడ్డది భీముడమ్మ.

ఆ సమయంలోనే తిప్పడు ఇటువైపు వస్తూ పక పక నవ్వి–''ఇంకా ఎందుకు నిలువు జీతం... ఉన్న నీల్లు వొగ్గేసాను... మల్లా ఎక్కించాకనే మీకు నీల్లొగ్గేది.....'' అన్నాడు.



## ప్రియాంక 'బరువు' కథలు

తన ఇటీవలి చిత్రం 'ఫాషన్' విజయంతమవడంతో నంబర్ల రేసులో కొన్నాళ్ళుగా వెనకపడ్డ ప్రియాంకా మళ్ళీ ముందుకు దూసుకుపోతోంది. 'ఫాషన్' చిత్రంలో ఆమెది ఒక మోడల్ పాత్ర. సినిమా మొదట్లో లావుగా కనిపించి, తర్వాత మోడల్‌గా మారాక జీరో సైజు నడుముతో కనిపించాలి. దీనికోసం చాలా కష్టపడ్డానంటోంది. ''ఈ సినిమా కోసం అడ్డమైన వన్నీ తిని ఏడు కిలోలు పెరిగాను. తర్వాత సినిమాలో నా పాత్ర ముందుకు నడిచే కొలదీ జీరో సైజ్ నడుముకి మారిపోవాలి. దానికోసం ఎంత కష్టపడి బరువు పెరిగానో అంతకన్నా రెట్టింపు కష్టపడి బరువు తగ్గాల్సి వచ్చింది. అయినా ఇప్పుడు సినిమా అందుకుంటున్న అభినందనలు నా కష్టాన్ని మర్చిపోయేలా చేస్తున్నాయి,'' అంటోంది. ప్రియాంకా రాబోయే చిత్రం 'దోస్తానా' కోసం ఆమె అభిమానులు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే ఇందులో ఆమె బికినీల్తో చాలా సన్నివేశాల్లో కనిపించనుందట. ''ఈ సినిమాలో ఎక్కువ భాగం మియామీ బీచ్‌లో జరుగుతుంది. కాబట్టి బీచ్ దుస్తుల్లో కనిపించడం తప్పనిసరి. దీని కోసం నా శరీరంపై మరింత శ్రద్ధ తీసుకున్నాను,'' అంటోంది.

# మలి సంధ్యలో... (సానెట్)



- అబ్బూరి రామకృష్ణరావు

ఎన్నో ఋతువులు గడచినవెన్నో మధుర క్షణాలు
నా జీవన పయో రాశి బుద్బుదముల వోలె లేచి
నానావర్ణవిభూషిత గోళాకారాకృతి తోరణాలు
వెలయించి లయించి పోయె. వాటి కొరకు వేచి వేచి
చెరిగిన తొలి యానవాళ్ళు మరల కానుపింపవనీ
వేరు తెగిన ఆశాలత చిగురింపగ నేరదనీ
గిరితటముల సెలయేరులు వెనుకకు ప్రవహింపవనీ
కోరికలున్నంతవరకు దుఃఖింపక తీరదనీ
తెలిసియు తెలియనిదై తన తనయులిళ్ళ బీరముతో
తలదాచుకొనంగ తావు లేక కుంచు తోడు నీడ
అర్ధాంగిని ఊరడింప లేక జరాభారముతో
ఆదివ్యాధుల పాలై అలసియలసి యున్నవాడ
మృత్యుసఖా, నీ కరావలంబమిమ్ము, దాటింపుము
భవ జలనిధి. ధర్మరాజ్య దయాదృష్టి పాటింపుము.

(ఈ సానెట్‌ని 22-5-1977న అబ్బూరి రామకృష్ణరావు ఆశువుగా చెబుతూండగా బూదరాజు రాధాకృష్ణ అక్షరబద్ధం చేశారు. సానెట్‌కి 'సున్నుతి' అని అబ్బూరి పేరు పెట్టారు. ఇది అముద్రితం.)

---

ఉసూరుమంటూ వెళ్లిపోయారంతా.

నిజానికి వాడుచెప్పింది అబద్ధం అని కోమటి రాము ఇంటి దగ్గర్నుంచి వచ్చిన గుండురాజుగారు కబురు మోసుకొచ్చారు. ముందు రోజు రాత్రి ఎవరివో మూడు పెళ్లిళ్లు తగిలాయట. వాళ్లందరికీ 'డైరక్ట్ టూ ట్యాంకు' పద్ధతిలో నీళ్లు నింపి డబ్బులు దండుకున్నాడని చెప్పేసరికి తెల్లబోవడం మా వంతయింది.

రోళ్లు పగిలే ఎండల్లో 'నీళ్లు నీళ్లు' అంటూ తహతహలు పడుతుంటే వీడి అడ్డగోలు వ్యాపారాలు మండినట్లే వుంది.

''మన పక్క ఊరు తంగుడుబిల్లిలో నీళ్లు పుష్కలంగా వున్నాయట. మీ మగాళ్లంతా వెళ్లి ఓ ట్యాంకుడు నీళ్లు తెచ్చి మాకు సప్లయ్ చేయొచ్చు గదా!'' అన్న ఈ ఆలోచన మరెవరిదో కాదు శ్రీమతి వసుధ ప్లస్ శంకరమ్మ...

దానికి తలూపిన పెద్దలు శతజయంతిగారు, గుండురాజు, విజయభేరిగారూను. ఉన్నపళంగా ట్యాంకు ఏర్పాటు చేసి మరీ తంగుడుబిల్లి పోయాం. అంతే ఆ గ్రామస్తులు మమ్మల్నో దొంగలముఠానాయకుల్లా ముద్ర వేసి, 'నీళ్లన్నీ తోడుకుపోయి మా ఊరికే నీటి ఎద్దడి తెద్దామనుకున్నారా? ముందు మా గ్రామం నుంచి పోతారా... పోరా...' అంటూ ఊరి పొలిమేరల దాకా వెంట తగిలిన మాట మాత్రం పచ్చినిజం.

ఈ బృహత్ప్రథకం కాస్త పుసిగిపోయేసరికి మరల మా అందరి కళ్లల్లో తిప్పడే కదలాడసాగాడు.

***

ఉదయం మేం లేచేసరికి కొళాయిల దగ్గర సరిహద్దు భద్రతా దళ సైనికులు తుపాలకులతో మొహరించినట్లుగా బిందెలతో కాపుకాసారంతా.

ఆలస్యంగా లేచిన ఫలితం ఇంత దారుణంగా వుంటుందనుకోలేదు. ఒకప్పుడు ఉప్పుకో, పప్పుకో చేయిచాచిన హస్తాలు నేస్తాలౌతాయని కలలు కన్నా అక్కడ కరడుగట్టిన స్వార్థం వసుధను వెనక్కు నెట్టింది.

ఏ కళనున్నాడో గానీ తిప్పడు కొళాయి వదిలాడు. యుద్ధ భేరిలా కొళాయి శబ్దం. బించెలు చేతబట్టారంతా. ఏదెలాగున్నా.... భీయుడమ్మ జబర్దస్తీ ముందు ఎవరయినా బలాదూరే. ఖంగుమంటే గెంతెత్తిందంటే హడలి చావాల్సిందే. ''ఈ రోజు నా మనవరాలి పుట్టినరోజు. ఇరవై బిందెల దాకా నీళ్లు కావాలి. మీరెవరైనా అడ్డు తగిలితే నరికి పారేస్తా....''

రాయలసీమా... మజాకానా!!

''ఏంటి నీ రాలుగాయితనం రాన్రాను ముదిరి పోతోంది. తెల్లార్లూ నిద్దర్లు లేక నానా బాధలూ పడి బిందెలెట్టుకుంటే కులాసాగా లేచి, థిలాసాలు చేస్తావటే..'' అంది ముకుందమ్మ.

ఆ మాత్రం నోరు కడుక్కుని ఏకిపారేసేది ఆమె ఒక్కతే. ఆ ఊపులో నలుగురూ నాలుగు రకాలుగా గొంతు విప్పారు.

యుద్ధ వాతావరణం పూర్తి స్థాయిలో నెలకొన్నది.

ఈసారి మాత్రం భీముడమ్మ రాంధాళితనానికి తెరదించాలనుకుని ముకుందమ్మ వేసిన ఎత్తుగడకు ఆకస్మికంగా తెరపడింది. భీముడమ్మ పెంచిన గొంతుకి.. ఘటోత్కచుడు 'ఉఫ్'ని ఊదేసరికి శత్రు సైనికులంతా వేల గింజల మాదిరిగా ఎగిరెళ్లి పడ్డట్లు దూరంగా జరిగిపోయారంతా.

కానీ వెనకాతలున్న మదాలసమ్మ చంకలో మిందెను తీస్కుని వచ్చి 'క్యూ పద్ధతి లేనప్పుడు నేనెందుకు పట్టుకోకూడదు..' అని మొండితనం మొదలు పెట్టింది.

''ఔను పద్ధతి పాడు లేదు...'' అని సాహసించిన వనిత సునీత.

కనకమ్మ అనే ఆవిడ కుండతో నిలబడేసరికి ఎవరిదో పోటుకు మూడు ముక్కలైపోయింది. దాంతో ఆవిడ ఆరున్నొక్కరాగం మొదలెట్టినా ఆ కీచులాటలో కలగలసి పోయింది.

ఆ సమయంలో కుమ్మరి ఖానా నుంచి కుంటుకుంటూ వస్తున్న భైరవమూర్తిగారు ''కేశావా! ఆ కొసన మహా రంజుగా సాగుతోందయ్యా, ఆ శివాలమ్మ మొగుడు పొన్నాంబిళం మధ్యలో దూరాట్ట. అంతే ఎడాపెడా చెంపదెబ్బలు తిన్నాడు'' కడుపు నిండిపోయినంత సంబరపడిపోసాగారు.

''మీరిక్కడ ఏం చూశారు.. ఇటు చూడండి...'' అని శతజయంతిగారు దృష్టి మరల్చారు. అప్పటికే భీముడమ్మ, ముకుందమ్మల మధ్య బాహాబాహీగా సాగుతోంది. ఇంకా రాజుకునే సమయానికి తిప్పడు ఇటు వైపు వస్తున్న వాడల్లా ఆగి వుండబట్టలేక తనకు విజిల్ వూదడం వచ్చని నిరూపించి, గట్టిగా చప్పట్లు చరిచాడు.

ఆ వాలకం చూసిన భీముడమ్మ ఆగ్రహోదగ్రురాలై తిప్పడి మీద పడింది. వాడి ఫిల్డందుకుని నాలుగు అడాపిడా వాయించింది. దాంతో తిప్పడు

విలవిల్లాడాడు.

"అద్దదీ...అలా కానీ, తిప్పడి తిమ్మిరి వదలా లంటే అంతే కావాలి. ఇంకా నాలుగు తగలాలి. హద్దదీ..." శతజయంతి గారు పళ్లు పటపటలా డిస్తూ అనేసారు. ఆయన రెచ్చగొట్టుడు ప్రేలాపన తిప్పడి చెవిలో పడింది. వాడొక్కసారి భీముడమ్మ నుంచి విడిపించుకుని మరీ ముందుకు వచ్చి...

"ఆయమ్మ నన్ను వోయగొడ్తుంటే మీకంత సంతోసంగున్నదా..సూస్కోండి... మీ యందర్కీ ఏటి సేత్తానో... నీల్లెవడిత్తాడో నానూ సూత్తా...." కారాలు మిరియాలు నూరుకుంటూ కోవెల వైపు వెళ్లిపోయాడు. వాడలా వెళ్లిన అరనిమిషానికల్లా కొళాయి ఆగిపోయింది.

"అబ్బా! మీరు మరీనూ...ఆ తిప్పడ్ని పొగించి వుబ్బదీయాలి గానీ అలా అగ్గెత్తి పోయి వాడిని వెటకారిస్తే కారం రాసుకున్నట్లుండదూ... శతజ యంతిగారూ..." అని నెత్తి చరచుకున్నారు విజయ భేరిగారు.

"అసలే తిక్కవెధవ...ఈరోజు ఏకళనున్నాడో ఎంచక్కా ఓ గంటయినా వదలుతాడనుకున్నాం. ఈ వీధిలోకొచ్చిన వాడిని ఆవిడమో చావ బాదింది. మీరేమో మాటల్తో సూదులు గుచ్చారు. ఆ ఫలితం అనుభవిస్తున్నాం" ఊసూరు మన్నారు భైరవమూర్తిగారు.

అమ్మలక్కలంతా శాపనార్థాలు పెట్టుకుంటూ వెళ్లిపోయారు.

***

ఆ అసైన్డ్ భూముల వ్యవహారం...." అంటూ పేపర్ న్యూస్ చెప్పబోతున్న విజయభేరిగారి భుజం కుదిపి మరీ- 'మీరు మాట్లాడవలసింది భూముల వ్యవహారం కాదు. తిప్పడి గురించి.. పదండి... వీడి తిక్క వేషాలు గురించి సర్పంచ్ దగ్గర చెబుదాం..." అని చెప్పి తన వెంట పది మంది దాకా వెంటబెట్టుకొని మరీ బయలుదేరారు శతజయంతిగారు.

తిప్పడి తిక్క వేషాలు సర్పంచ్‌కి తెలీకనా...! కానీ మా గోడునంతా విని.."వాడిని తప్పించడం చిటికెలో పని కానీ.. మళ్లా పూడిగాడిని పిలిస్తే..." అని నసిగాడు.

"ఇందులో మీ పరువుకేం భంగం వాటిల్లదు. మనకి పని చేయగలవాడే పసగలవాడు" అని మా మద్దతు ధోరణి గమనించి పూడిగాడిని పిలిపించాడు.

"నేను మాత్రం ఆ తిప్పడికి ఎదురు తిరగలే నయ్యా. మీకు మరోడ్ని వెతుక్కోండి" అని పెదవి విరిచి మరీ వెళ్లిపోయాడు వాడు.

ఊర్లో మరిద్దరు కుర్రాళ్లు వచ్చినా- అమ్మో! పంపు హౌస్‌లో కరెంటు షాకులని తిప్పడే చెప్పాడు. పైగా చెరువు వైపు ఎలుగ్గొడ్ల బెడద కూడానూ.... అని తోక ముడిచారు.

"చూశారా! అందుకేనండీ తిప్పడిని తప్పిస్తే మరొకడు దొరకడనే వాడెన్ని తిక్కవేషాలు వేసినా సహిస్తున్నాను" అని తేల్చిపారేశాడు సర్పంచ్.

అమ్మో!మరింక తిప్పడి శని వదిలేట్లు లేదు.

***

ఒక రోజు రాత్రి నీళ్లు లేవని ఒకటే ఏడుపు లంకిం చుకుంది వసుధ. అంతలోనే ఎవరో తలుపులు బాదారు. ఏ దొంగలో కాదు కదన్న అనుమానం కొద్దీ కిటికీలోంచి చూశాం. మరెవరు తిప్పడే! తలపా గాలో పోల్చుకోలేకపోయాం. 'పెళ్లోల్లకి నీల్లిద్దామను కుంటున్నాం... ఒగ్గుతాను. నీల్లట్టుకోండి.... ఈ సంగతి తమరొక్కరికే సెబుతన్నా... అందుకని నాకు..." అంటూ గారపళ్లతో ఇకిలించాడు.

నాకు అర్థమైపోయింది. వాడి చేతిలో యాభై నోటు కుక్కాను.

"ఒరే ఆ భీముడమ్మకి మాత్రం తెలీనీకురా నీకు పుణ్యం వుంటుంది" అన్నది వసుధ బతిమాలుతూ...

"ఆ సంగతి నాకు ఏరేగా సెప్పాలా.... ఆయ మ్మను దెబ్బ కొట్టాలనే కదమ్మా! ఈ రాతిరేల వొగ్గ తున్నాను" అని తూరీగలాగా వెళ్లాడో లేదో అలా నీళ్లొదిలాడు.

అది చూసి ఒకటే పరుగులెట్టాం. ఎనిమిది బిందెల దాకా పట్టుకున్నాం. అయితే మా దురదృ ష్టమే అనుకోండి అవాంఛితమే అనుకోండి.. వసుధ మెట్లు దిగుతుంటే చేతిలో నుంచి బిందె జారిపోయి సిమెంటు రోడ్డు మీదకి దొర్లి నానా చప్పుడు చేసింది. అప్పుడు ఒంటేలుకని లేచిన భైరవమూర్తి గారు మమ్మల్ని గమనించి ఇంట్లోకి పారిపోయి మరీ కోడలుకి కబురందించారు. అది కూడా కేక లేస్తూ వాతావరణం రాసాభాసయిపోయింది. తేరు కున్న వాళ్లంతా చేతికందినన్ని నీళ్లు దక్కించుకొని వెళ్లి ముసుగుతన్నారు. అర్ధరాత్రి వ్యవహారం బాగా పొద్దెక్కాకగానీ తెలిసిరాలేదు భీముడమ్మకు.

వీధిలో వాళ్లు గూడుపుఠాణీ చేసి తిప్పడితో కుమ్మక్కయి తనకి టోకరా ఇస్తారా? గయ్యిమంటూ లేచి రాద్ధాంతం మొదలుపెట్టింది.

ఆ సమయంలోనే బీడీ కాల్చుకుంటూ మా వీధి లోకి వచ్చాడు.

"ఏరా మూతిగా మొన్న నేనిచ్చిన డోసు నీకు చాల్లేదురా. నాకు తెలీకుండా నువ్వు కొళాయి ఇచ్చే స్తావా... నిన్ను...." అని అరుగు మీద వున్న బిందెను ఓ చేత్తో పట్టుకుని, వాడి మీదకి దాడికి దిగింది భీముడమ్మ.

దాన్ని లటుక్కున చేజిక్కించుకున్న తిప్పడు గిర గిరా తిప్పి గిరటేసాడు. అది కాస్తా పెద్ద చప్పుడు చేస్తూ కాలువలో పడింది.

"వెధవా బంగారం లాంటి బిందెను విసిరి కొడ తావా?" అని మళ్లా తిరగబడింది భీముడమ్మ.

అయితే, ఈసారి తిప్పడు తన శక్తియుక్తులన్నీ ఒడ్డి మరీ తనదే పైచేయి అనిపించుకోవడం అందరికీ వింతే!

భీముడమ్మ కాస్తా కాలు జారి కొళాయి గట్టు మీంచి పక్కనున్న టెలిఫోన్ గోతిలోకి పడిపోయింది.

"చచ్చాన్రోయ్... నడుం విరిగిందిరోయ్!" అంటూ ఒకటే రాగాలు.

తిప్పడు వికటాట్టహాసం చేస్తూ నిలబడ్డాడు.

"ఆహా! మంచి రోజులు వచ్చాయి. మంచి రోజులు వచ్చాయి" అంటూ తన అరుగు మీద నుంచి ఒకటే గెంతులు విజయభేరిగారు.

మా ఆవిడకు మాత్రం ఎక్కడలేని మానవత్వం, జాలి పట్టుకొచ్చేసి- గభాలున చేయందించింది.

మెల్లగా లేచిన భీముడమ్మ-"అమ్మా! నీకేం భయం లేదు. నాల్గు రోజుల్లో నేను లేచి తిరుగాడితే వీళ్ల భరతం పడతా... మీరెన్ని బిందెలు కావలిస్తే అన్నిస్తాను" అంటూ ముఖ్యమంత్రిలా వరాలు కురి పించింది.

వసుధ ముఖం చింకి చాటంతవడం నేను గమ నించకపోలేదు.

ఇంక రాబోయే రోజుల్లో ఎటువంటి ప్రయాస పడకుండా నీళ్లు పొందడానికి భీముడమ్మ రాజ మార్గం ఏర్పర్చిందన్న నిబ్బరం మాకు కొండంత ధైర్యాన్ని ప్రసాదించింది.

తరువాత భైరవమూర్తిగారు మా గడప తొక్కి- "ఇదిగోనోయ్ కేశవా! భీముడమ్మ తేనెలూరేలా

## 'తేజ'తోనే ఇషానీ



తేజ పరిచయం చేసిన తారలంతా టాలీవుడ్‌లో అగ్రస్థా నానికి చేరుకున్నవారే. కానీ 'కేక' ఫట్ మనడంతో ఆ సినిమా ద్వారా పరిచయమైన హీరోయిన్ ఇషానీ శర్మకు ఒక్క అవకా శమూ రావడం లేదు. ఇలా ఫ్లాప్ సినిమా హీరోయిన్‌గా ముద్రపడటంపై ఆమె చాలా దిగాలు పడిపోతోంది. ఆమె 'ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి' అని నమ్మే అమ్మాయనుకుంటా. అందుకే ఆమె తేజని వదిలి వెళ్ళాలను కోవడం లేదట. ప్రస్తుతం వీరిద్దరూ రామ్‌గోపాల్ వర్మ – ఊర్మిళ కాంబినేషన్‌లా అతుక్కుపోయారంటున్నారు టాలీ వుడ్ జనం. 'కేక' పరాజయం పాలవడంతో తేజ ఇక నుండి బాలీవుడ్‌కి వెళిపోతానని ప్రతిన బూనిన సంగతి తెలిసిందే. ఇషానీ దీనిపైనే ఆశ పెట్టుకుంది. తేజ వల్ల బాలీవుడ్‌లో తనకు కాలు మోపే చోటు లభించవచ్చని ఆమె ఆశిస్తోంది. తెలుగులో ఆమెకు ఇవ్వలేని అదృష్టం హిందీలోనైనా తేజ ఇవ్వగలుగుతాడేమో భవిష్యత్తే చెప్పాలి.

మాటలాడిందని పొంగి పోకండి. మిమ్మల్ని వేటకత్తికి బలివ్వగలదు'' అని హెచ్చరించి మరీ వెళ్లాడు.

''ఆ తిప్పడి దయవల్ల భీముడమ్మకి తగిన శాస్తి జరిగింది. నడుం విరిగింది. అంతేప కావాలి....'' మెటికలు విరిచింది తిమ్మాయమ్మ.

''ఏమ్మా! భీముడమ్మ కొత్త నేస్తంలాగుంది. ఇంతకీ ఏ ఆసుపత్రిలో చేర్పించినట్లు?'' అని అడిగి పకపకలాడింది కనకం.

ఆమె నవ్వుకు తన నవ్వును జోడించిన శతజయంతిగారు...''అహ్హ... హ్హా... నా పథకం ఫలించింది. భీముడమ్మ పీచమణచడానికి నేను తిప్పడిని ఉసికొల్పాను. ఆ దెయ్యానికి ఆగ్రహం తెప్పించాలనే రాత్రి నీళ్ల కబురు అందకుండా చేసాను'' అన్నారు.

''వసూ... వసూ! ఈ నీళ్ల గొడవలు కాదు గానీ.. ఎవరితో సఖ్యంగా ఉండాలో ఎవరితో వుండకూడదో అర్థం కావడం లేదు... చూడు వీళ్ల వ్యంగ్యం ఎలా వుందో?'' అక్కసుగా అన్నాను.

గుక్కెడు నీళ్లకోసం ఇన్ని రాజకీయాలా? రక్తపాతాలా? భీముడమ్మ లేని లోటు గుండమ్మ అనే కొత్త శాల్తీ తీర్చింది. ఆమెదే హవా!

గుండమ్మ తన బంధువర్గం చూసుకుంది. వసుధకి మాత్రం మహా బెంగపట్టుకుంది. నాలుగు రోజులు అదే తరహాలో సాగింది. మరోసారి తిప్పడు మాయమయ్యాడు. ట్యాంకులో నీళ్లు ఎక్కించిన దాఖలాలు లేవని విజయభేరిగారు నిర్ధారించారు. నిరసన ఉవ్వెత్తున లేచింది. సర్పంచి మీద ధ్వజమెత్తారు. 'ఆడ్ని పీకేమని మీరంతా కూడ బలుక్కుని ఒచ్చినట్లున్నారు. ఆడేం నాకు సుట్ట పోడు కాదు. మోటారు పాడయితే బాగు సేయించడాన్కి, ఇజీనగరం ఎల్లాడు' అలా చెప్పేసర్కి వెల్లువెత్తిన వారంతా వెనక్కి తగ్గారు.

మరో నాల్గురోజులు అయిపు లేడు.

ఓ రోజురాత్రి ఘోరాతి ఘోరంగా 'టముకు' మోగుతుంటే భరించలేక బయటకు వెళ్లాం.

''హర్నీ, తిప్పిగా! నువ్వటా... ఏంట్రా అలా వూగిపోతున్నావు..?'' ఆశ్చర్యంగా అడిగాను.

''నేను గెలిసాను బాబూ! నేను గెలిసాను'' డప్పు కొట్టడం ఆపి చెప్పాడు తిప్పడు.

బహుశా భీముడమ్మని గెలిచిన సంబరం కాబోలు కానీ, వాడు చెప్పింది వేరుగా వుంది.

''మన ఇజీనగరం జిల్లా మొత్తానికి వాటర్‌టాంక్ కుర్రాల్ల ఎలచ్చన్లు జరిగినాయి. అందులో నానే గెల్సాను బాబూ! ఆ సాంబమ్మూర్తి బాబు, సత్తిబాబు గోరి దయవొల్ల నానే నెగ్గాను బాబూ'' అని వీరావేశంతో ఒకటే దరువు వేసుకుంటూ వెళ్లిపోయాడు.

వీడిల్లు బంగారంగానూ....

తిప్పడు మోటారు బాగు చేయించడానికి వెళ్లాడని సర్పంచంటే గుడ్డిగా నమ్మేశాం కానీ, వీడు వెళ్లింది ఎన్నికలు వెలగబెట్టడానికా? పోనీ వాడు ఊళ్లోకి దిగబడ్డాకయినా నీళ్లు ఎక్కించాడా అంటే అదీ లేదాయే...!!

మర్నాడు ఉదయం హనుమంతుడి వేషం కట్టి వీధుల్లో తిరుగుతూ కనిపించాడు. నీళ్ల లేక నాలుక పిడచకట్టుకు పోతున్న జనాలు వీడిని చూసి తిరగబడతారనుకుంటే, వేషం చూడ్డానికి విరగబడింది చాలక దేవుడి ముందు మోకరిల్లినట్లు వాడి పాదాలు ముందు కొబ్బరికాయలు కొట్టడం అత్యంత ఆసక్తికరమైన పరిణామం.

''గొప్పగా నప్పావురా తిప్పిగా...'' అన్నారు విజయభేరిగారు తెగ పొంగిపోతూ.

''చందనా బ్రదర్స్ వారు వారి మెగా సేల్స్ కోసం షాపు ముందొకసారి ఎలుగుబంటి వేషం వీడి చేత వేయించారు. అంతకంటే ఈ వేషం మరీ రక్తి కట్టింది'' భైరవమూర్తిగారు పొంగించారు వాడిని.

ఇంతకీ వేషం దేనికయ్యా అంటే.... 'తను ఎలక్షన్లో గెలిస్తే హనుమంతుడి వేషం కడతానని మొక్కుకున్నాడట. కానీ ఇదంతా జనాలను పక్కదారి పట్టించడానికి చేసిన ప్రయత్నంగానే పోల్చక పోలేదు.

***

పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది వసుధ పరిస్థితి. భీముడమ్మకి చేసిన చిన్నపాటి సాయానికిన మూతులు ముడిచారంతా. ఆరోజు మాత్రం నీళ్లు ధారాపాతంగా వదిలిన మాట వాస్తవం. అయినా సముద్రంలో కెరటాలాగనట్లుగా కొళాయి దగ్గర జట్టీలాగుతాయా?

గుండమ్మ దౌర్జన్యం చూసి ఓర్చుకోలేని తిమ్మాయమ్మ నేరుగా వెళ్లి జుత్తందుకుంది. అంతే ఆ జుత్తు కాస్త వూడి విగ్గుగా చేతికి వచ్చింది. కర్ణకఠోరమైన తగవులన్నీ ఘొల్లున నవ్వులుగా మారే సరికి గంగ వెర్రులెత్తిపోయింది గుండమ్మ. తనని అవమాన పరచడానికి ఆ తిమ్మాయమ్మే ఈ పథకం వేసిందంటూ నోరు పారేసుకుంది.

సరిగ్గా ఆ సమయంతలో భైరవమూర్తిగారు తిప్పడితో ఏదో తగువు పడ్డారట. దాంతో వాడు తిన్నగా కల్లు బసకు వెళ్లి పూటుగా తాగొచ్చి తిట్లు మొదలుపెట్టాడు.

''ఈ యీదిలో.. ఎవులెవులు డబ్బులివ్వకుండా కనక్సన్నెట్టుకున్నారో నాకు తెల్వదనా... రేతిరి పూట నాన్సూడనప్పుడు నీల్లు తోడుకుని ఎల్లిపోడం నేదా! యతిరాజమ్మగోరి రంకులు నాకు తెలవ్వనా... సీటీలు కట్టించుకుని సేపలోల్లకి టోపీ ఎట్టినోల్లెవరో నాకూ తెల్సు.''

''అబ్బా! వాడసలే కందిరీగల తుట్టు. వాడినెందుకు కదిలిస్తారండీ బాబూ!'' అని విజయభేరి గారు కల్పించుకుని తిప్పడిని గుడివైపు లాక్కెళ్లారు.


ఈ వ్యవహారాలన్నీ చూసి విసుగెత్తిన వసుధ, ''అబ్బా ఈ ఊరిని చూస్తే మహా మండిపోతోంది. ఏ ఊరైనా మారిపోదాం'' అన్నది.

ఈ కొళాయిల యుద్ధాలతో సాగే మా మకాం హటాత్తుగా నెల్లిమర్లకు మారింది. కొత్త ఇంట్లో దిగిన వెంటనే వసుధ శల్యశోధన అనంతరం-'అదేంటండీ బావి వుంది గానీ అందులో నీరు...'' అంటూ నోరెళ్ల బెట్టింది.

''బావి సదుపాయం వుందా అనడిగారు. వుంది అన్నాను. దగ్గరలో నీటిసదుపాయం వుందా? అంటే వుంది అన్నాను. రెండంటే రెండే అడుగులు వేస్తే చాలు వీధి కొళాయి. నిక్షేపంగా పట్టుకోవచ్చు'' అని వెర్రి నవ్వు నవ్వాడు ఇంటాయన.

వసుధ బిందె చేతబట్టి కొళాయి దగ్గరకెళ్లింది. అంతలోనే పెద్ద చప్పుడు చేస్తూ కొళాయి. పుట్టలోంచి పాములు ఒక్కసారి బయటకొచ్చినట్లుగా ఆడాళ్లు... వసుధ బిందెను ఎగరగొట్టారెవరో... బిక్కచచ్చిపోయిన వసుధ మరి సాహసించి వాళ్ల మధ్యకు వెళ్లలేక వెనక్కి తగ్గిపోయింది. కొళాయి దగ్గర యుద్ధకాండ రసవత్తరంగా సాగుతోంది.

*



## షారుక్ కథ లీకు!

షారుక్ ఖాన్ సినిమా అంటే అందరికీ కుతూహలమే. యువతరం నుండి సీనియర్ సిటిజెన్స్ వరకూ అతని సినిమాలు అందర్నీ ఆకట్టుకునేలా ఉంటాయి. ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోన్న 'రబ్ దే బనాదీ జోడీ' కూడా అందర్లోనూ అలాంటి కుతూహలాన్నే రేకెత్తించింది. అయితే ఇప్పుడు ఆ సినిమా కథ మొత్తానికి ఎలాగో బయటకు పొక్కింది. దాంతో ఈ కుతూహలం పాలు కాస్త తగ్గినట్టే. ఇందులో షారుక్ నడివయస్సుదాటిన ఓ నిరాసక్తమైన ప్రభుత్వ ఉద్యోగి అట. అతని భార్య మాత్రం ఉత్సాహవంతురాలైన యవ్వనవతి అట. ఆమెకు తన భర్త స్టైలిష్‌గా ఉండాలని కోరుకుంటుంది. 'రబ్ దే బనాదీ జోడీ' అనే రియాల్టీ డాన్స్‌షోలో పాల్గొనాలని ఆమె ఆశ. కాని తన భర్తతో కలిసి పాల్గొంటే ఓడిపోతానని ఆమె దిగులు. అలా ఎవరి దగ్గరో వాపోతుంటే విన్న షారుక్ అప్పట్నించీ తన తీరు మార్చుకుని పాషనబుల్‌గా మారిపోతాడట. ఇదీ కథ. అయితే మన హీరోల్లా కాకుండా మొత్తానికి తనకు వయసు మీద పడుతోందని షారుక్ అంగీకరిస్తున్నాడన్నమాట.